## గంటల్లో.. 12 కోట్లు



తిరువనంతపురం, తొలివెలుగు: కేరళ కుడయంపడి గ్రామానికి చెందిన పెయింటర్‌సదానందన్ ఒక్కసారిగా కోటీశ్వరుడుగా మారిపోయాడు. ఇటీవల అనుకోకుండా లాటరీ టికెట్ కొన్న సదానందన్‌కి ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా రూ. 12కోట్ల లాటరీ తగిలింది. క్రిస్మస్, న్యూఇయర్ సందర్భంగా నిర్వహించిన బంపర్ లాటరీలో ఈ మొత్తం గెలుచు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వైరల్ న్యూస్..

నిరుద్యోగులారా !
ఉద్యోగాల కోసం KCR ఒక కమిటీ వేసిన్రు.కమిటీ రిపోర్ట్ వస్తే ఉద్యోగాలిస్తరు.
ఏడేండ్లు ఆగిన్రు,దయచేసి ఇంకొన్నేండ్లు ఆగుల్లి..


# తొలి వెలుగు

మంగళవారం, 18 జనవరి 2022

www.tolivelugu.com

హైదరాబాద్ | డిజిటల్ డైలీ (వెబ్సైట్ విజిటర్స్‌కు మాత్రమే)


# వ్యూహ 'బంధు'

## అన్నీసూపర్.. మరి పీకే ఎందుకు?






హైదరాబాద్, తొలివెలుగు:

**వ్యూహ నిపుణుడు కేసీఆర్‌కే పాఠాలా?**
**దేశానికే ఆదర్శం.. మరి ఓటమి భయమెందుకు?**
**పథకాలు నేర్పిందే మీరు..ఐనా..?**
**300 కోట్లతో పీకే టీం ఎందుకని ప్రశ్నలు!**

తెలంగాణసీఎం కేసీఆర్ రాజకీయ వ్యూహాలు రచించడంలో దిట్ట. తనదైన శైలిలో ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేస్తారు. బాస్ స్ట్రాటజీలు విపక్షాల అంచనాలకు కూడా అందవు. అయితే..ఇటీవల కేసీఆర్ వ్యూహకర్తలపై ఆధార పడుతున్నారు. గత ఏడాది బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కోసంపనిచేసినసునీల్‌ను ప్రస్తుతం టీఆర్ఎస్ తన వ్యూహకర్తగా నియమించుకుంది.ఇప్పుడు సునీల్ స్థానంలో ప్రముఖ స్ట్రాటజిస్ట్ ప్రశాంత కిశోర్‌ని తీసుకునేందుకు గులాబీ బాస్ ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది.రూ. 300 కోట్ల రూపాయలకు డీల్ కూడా కుదిరినట్టు వార్తలు వస్తున్నాయి. కాలంతో పాటుపరిస్థితులు మారుతాయి కనుక..కేసీఆర్ వ్యూహాలు ఇప్పుడు సరిపోవు అనుకుందాం.దీంతో.. వ్యూహాల కోసం వ్యూహకర్తలను వెతికేపనిలో సీఎం పడ్డారని అనుకోవచ్చు.కానీ..ఇక్కడే రాజకీయ వర్గాల్లో ఓ ప్రశ్న తలెత్తుతోంది. దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలించింది అని చెప్పుకునే కేసీఆర్‌కి అసలుస్ట్రాటజీలతో పనేముంది? నిజంగా తెలంగాణ సమాజం దేశంలో అగ్రగామిగా ఉంటే గడప దిగకుండానే గులాబీపార్టీఅధికారంలోకి వస్తుంది కదా? అని ప్రశ్నిస్తున్నారు.కేసీఆర్, కేటీఆర్‌లు అవకాశం దొరికితే చాలు తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ప్రసంగాలు ఇస్తూ ఉంటారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# బడి 'బంధు'



## సర్కారీ బళ్లకు 7289 కోట్లు

## ఫీజుల నియంత్రణకు కమిటీ!



రాష్ట్రంలో కరోనా సహా.. ప్రస్తుత పరిస్థితులపై సీఎం కేసీఆర్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలోని కరోనా పరిస్థితులపై, రైతుల సమస్యలు, విద్యాసంస్థల నిర్వహణతో పాటు పలు అంశాలపై చర్చించారు.రాష్ట్రంలో కరోనా పరిస్థితులు,వైరస్ కట్టడికి ఆరోగ్యశాఖ తీసుకుంటున్న చర్యలను మంత్రి హరీశ్ రావు సీఎం కేసీఆర్‌కి వివరించారు.రాష్ట్రంలో కరోనా అదుపులో ఉందని..ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కునేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఇప్పటి వరకూ 5కోట్ల టీకా డోసులు ఇచ్చినట్లు వెల్లడించారు.ఓ వైపు అర్హులైన వారందరికీ టీకా లు ఇస్తూనే..ప్రజలు నిబంధనలు పాటించేందుకు అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు.

**కేబినెట్ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు**
**కంట్రోల్‌లోనే కరోనా..హరీష్ వెల్లడి**
**ఏ పరిస్థితి ఎదుర్కోవటానికైనా సిద్ధం**
**నిబంధనలతోనే కరోనాను కట్టడి సాధ్యం!**
**జీవో 317, దళితబంధు అమలుపై చర్చ**
**అకాల వర్షాలు..వరంగల్‌లో సీఎం టూర్**
**రైతు సమస్యలపై చర్చకు కీలకాంశాలు**

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## క్యాంప్ ఆఫీస్..హై అలర్ట్



హైదరాబాద్, తొలివెలుగు: తెలంగాణలో ఉద్యోగ విభజన చట్టంపై పోరాటం మరింత ఉధృతంగా మారుతోంది. సీనియారిటీ ప్రకారం ఉద్యోగుల బదిలీలు ఉండేలా ప్రభుత్వం తీసుకొచ్చిన 317 జీవో ఉద్యోగుల ప్రాణాలను బలితీసుకుంటోంది.దీంతో.. సోమవారం బీఆర్కే భవన్ ముందు గెజిటెడ్ హెడ్ మాస్టర్లు ఆందోళనకు దిగారు.ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న 317 జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. 317 జీవోను రద్దు చేసే వరకు ఉద్యమిస్తామన్నారు. లేదంటే టీచర్లంతా కలిసి ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.జీవోను రద్దు చేయాలని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఇంటిని ఉపాధ్యాయులు ముట్టడించారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌ను కూడా ముట్టడించే యత్నం చేశారు. అటు..

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వ్యాక్సిన్.. వ్యక్తిగతం!



ఢిల్లీ, తొలివెలుగు: ఒక వ్యక్తికి ఇష్టం లేకుండా కోవిడ్ టీకా వేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని కేంద్రం తెలిపింది.వ్యాక్సినేషన్ ప్రక్రియ బలవంతంగా చేపట్టడం తమ ఉద్దేశం కాదని స్పష్టంచేసింది. ఏదైనా కార్యక్రమానికి హాజరుకావడానికి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి అనే నిబంధన నుంచి దివ్యాంగులను మినహాయించాలని కోరుతూ 'ఎవారా ఫౌండేషన్' అనే ఓ స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది.దీనిపై విచారణ జరిగిన సందర్భంగా కేంద్రం ఈ కీలకవ్యాఖ్యలు చేసింది.కరోనా నేపథ్యంలో నెలకొన్న భయానక పరిస్థితుల దృష్ట్యా ప్రజలందిరికీ టీకాలపంపిణీ చేస్తున్నామని హొకేంద్రం తెలిపింది.టీకాలు వేయించుకోవాలని సూచిస్తున్నాం తప్ప..ఎవరినీ బలవంతం పెట్టడంలేదని స్పష్టం చేసింది. "పౌరులందరూ టీకాలు వేయించుకోవాలని వివిధ మాధ్యమాలు, సోషల్ మీడియా వేదికలు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రోజుకు లక్ష టెస్టులు




హైదరాబాద్, తొలివెలుగు: ఆర్టీపీసీఆర్ టెస్టుల సంఖ్య పెంచాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.రోజుకు లక్ష ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేయాలని సూచించింది.ఆర్టీపీసీఆర్,ర్యాపిడ్ పరీక్షల వివరాలు వేర్వేరుగాఇవ్వాలిఅనిఆదేశించింది.రాష్ట్రంలో కరోనా మళ్లీ విజృంభిస్తున్న నేపథ్యంలో హైకోర్టు ఈకీలక ఆదేశాలు ఇచ్చింది.రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై హైకోర్టు సోమవారం విచారణ జరిపింది.కరోనా కట్టడికి సంబంధించి పలు సూచనలు చేసింది. భౌతికదూరం,మాస్కుల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలనీ, కరోనా వ్యాప్తి నియంత్రణకు మరింత అప్రమత్తత అవసరమని కోర్టు అభిప్రాయపడింది. మరోవైపు, కరోనా నియంత్రణపై మంత్రివర్గం చర్చిస్తున్నట్టు అడ్వకేట్ జనరల్ న్యాయస్థానానికి తెలిపారు.అయితే..పూర్తివివరాలతో నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.తదుపరి విచారణను ఈ నెల

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ముప్పు తప్పదేమో?



వాషింగ్టన్, తొలివెలుగు: ఒమిక్రాన్‌తో ప్రమాదం ఏమి లేదని, అలాగే థర్డ్‌వేవ్‌లో వచ్చిన కరోనాతో కూడా పెద్దగాఇబ్బంది లేదని చాలా మంది అభిప్రాయ పడుతున్నారు. అయితే ఆ అభిప్రాయాన్నివెంటనే మార్చుకోవాలి అంటున్నారు అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు.కరోనాలో రాబోయే రోజుల్లో మరిన్నివేరియంట్లు వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.తొలిసారివెలుగుచూసిన కరోనా వేరియంట్‌తో పోలిస్తే 4 రెట్లు,

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఎన్నికలు వాయిదా

ఢిల్లీ, తొలివెలుగు: పంజాబ్ ఎన్నికల విషయంలో ఎలక్షన్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది.ఎన్నికలను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది.ఫిబ్రవరి 14న జరగాల్సిన ఎన్నికలు ఫిబ్రవరి 20కి వాయిదా వేసింది.వాయిదాను కోరుతూ పలు రాజకీయ పార్టీలు విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ఈసీఈ నిర్ణయం తీసుకుంది.ఫిబ్రవరి 16న రవిదాస్ జయంతి ఉంది.ఈ సందర్భంగా లక్షలాది మంది పంజాబీలు యూపీ వారణాసికి వెళ్లే అవకాశం ఉంది. ఫిబ్రవరి 14న ఎన్నికలు జరిగితే ఓటింగ్ శాతం గణనీయంగా పడిపోయే ప్రమాదం ఉందని రాజకీయ పార్టీలు పేర్కొంటున్నాయి. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## స్తంభించిన హైవే

హైదరాబాద్, తొలివెలుగు: సంక్రాంతి పండగ అయిపోంది.మళ్లీ గ్రామాల నుంచి ఉద్యోగ,ఉపాధి కోసం ప్రజలు నగరాలకు తిరుగుపయనం అయ్యారు.సోమవారం నుంచే ఆఫీసులు కావటంతో.. వారం రోజులుగా బోసిపోయిన భాగ్యనగరం తిరిగి కళను సంతరించుకుంది. అటు..సొంతూళ్ల నుంచి హైదరాబాద్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మేడారం.. జనసంద్రం



ములుగు,తొలివెలుగు: సమ్మక్కసారక్కజాతర అంటే తెలియని వాళ్లు ఉండరు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. తెలంగాణ రాష్ట్ర జాతర కూడా. భారత దేశంలో కుంభమేళా తరువాత అత్యధికంగా భక్తులు హాజరయ్యే పండుగ ఇదే. ములుగు జిల్లా, తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో జరిగే గిరిజన జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి పదికోట్ల మందికిపైగా హాజరు అవుతారని అధికారులు అంచనా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## 100 కోట్లు ఎర..350 కోట్లకు వల

**ఫినిక్స్ దొంగాటలో సరికొత్త మాయ**
**ఏపీ జెమ్స్ అండ్ జువెలర్స్..ఫినిక్స్ పరం**
**ఏస్ అర్బన్ చొరవకు కారణాలేంటి?**
**కాస్ట్ లీ ఏరియాలో 2 ఎకరాలపై నజర్**
**సీఐఆర్పీతో ఫినిక్స్‌కు భారీగా లబ్ది**



తొలివెలుగు క్రైంబ్యూరో, హైదరాబాద్:

మెహుల్ చోక్సీ.. పేరున్నవజ్రాల వ్యాపారి. పంజాబ్ నేషనల్ బ్యాంకుకు కుచ్చుటోపీ పెట్టి విదేశాలకు పరారయ్యాడు. ఆర్థిక నేరగాడిగానే చాలా మందికి తెలుసు. అయితే ప్రస్తుతం మెహుల్ చోక్సీకి చెందిన ఏపీ జెమ్స్ అండ్ జువెల్స్ పార్క్ కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ( సి.ఐ.ఆర్.పి) ద్వారా ఏస్అర్బన్ లిమిటెడ్ పరం కానుంది. నేషనల కంపెనీ లా ట్రిబ్యునల్ హైదరాబాద్ బెంచ్ ఆదేశాల అనుసారం ఈ ప్రక్రియ మొదలైనట్టుతెలుస్తోంది.ఎన్వీఆర్‌బద్రీనాథ్, ఏ.వీరబ్రహ్మారావులతో కూడిన బెంచ్ దివాలా పరిష్కార ప్రక్రియ చేపట్టడానికి ఆమోదం తెలిపింది. అటు..ఏపీ జెమ్స్ అండ్ జువెల్స్ 107 కోట్ల రుణాలను తీర్చటానికి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## లేదంటే..మరో ప్రళయమే!

మంగళగిరి, తొలివెలుగు: ఏపీలో కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి.ఇప్పటికే నైట్ కర్ఫ్యూను విధించనున్నట్టు ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది.కానీ..స్కూళ్లకు సెలవులు పొడిగించకుండా పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని టీడీపీ నేత,మాజీ మంత్రి నారా లోకేష్ ఆరోపించారు.కరోనా ఉధృతి తగ్గే వరకు పాఠశాలలు తెరవొద్దని ఆయన డిమాండ్ చేశారు. ఏపీ సీఎం జగన్‌కు తాను లేఖ రాశానని లోకేష్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు.దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలు సెలవులు ప్రకటించాయని ఏపీ ప్రభుత్వానికి గుర్తు చేశానని లోకేష్ పేర్కొన్నారు.తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు రెండు వారాల పాటు స్కూళ్లకు సెలవులు ప్రకటించాయని ట్విట్టర్ లో వివరించారు.అటు 15ఏళ్ల పిల్లలకుఇంకా వ్యాక్సిన్ అందుబాటులోకి రాలేదని..ఈ సమయంలో స్కూళ్లు నిర్వహించడం చాలా రిస్క్ తో కూడుకున్న పని అని లోకేష్ వ్యాఖ్యానించారు.కరోనా థర్డ్ వేవ్ రూపంలో ప్రమాదం పొంచిఉందన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నారా లోకేష్‌కు కరోనా

మంగళగిరి, తొలివెలుగు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కరోనా బారిన పడ్డారు.ఈ విషయాన్ని ఆయనే ప్రకటించారు. తనకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయిందనీ, ప్రస్తుతం బాగానే ఉన్నానని తెలిపారు.అయినప్పటికీ సెల్ఫ్ ఐసోలేషన్‌లో ఉంటున్నట్టు చెప్పారు.అలాగే ఇటీవల కాలంలో తనని కలిసిన వారందరూ కూడా టెస్ట్ లు చేయించుకోవాలని కోరారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఐదుగురి గల్లంతు

మంచిర్యాల, తొలివెలుగు: మంచిర్యాల జిల్లాలో విషాదం చోటుచేసుకుంది.నదిలో మునిగి ముగ్గురు గల్లంతయ్యారు . మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం ఆల్గాం సమీపంలో ముగ్గురు విద్యార్థులు ప్రాణహిత నదిలో దిగి కొట్టుకుపోయారు.సాయి, వంశీ, రాకేశ్‌అనే ముగ్గురు విద్యార్థులు ఈతకోసం నదిలోకి దిగారు. తరువాత ముగ్గురూ గల్లంతయ్యారు.ఈ ఘటనపై స్థానికులు అధికారులకు సమాచారం అందించడంతో..అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.గల్లంతైన వారి కోసం గజ ఈతగాళ్ళు గాలింపు చర్యలు చేపట్టారు.ఈ ఘటనతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నారు.మరోవైపు కృష్ణానదిలో కూడా ఇలాంటి సంఘటన చోటు చేసుకుంది.కృష్ణా నదిలో చేపల వేటకు వెళ్లిన ఇద్దరు యువకులు నీటిలో మునిగిపోయారు.సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం అడ్లూరు సమీపంలో నదిలో చేపల వేటకు వెళ్లి గల్లంతయ్యారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బిర్జూ మహారాజ్ ఇకలేరు

ఢిల్లీ, తొలివెలుగు: ప్రపంచ ప్రఖ్యాత కథక్ డ్యాన్సర్ పండిట్ బిర్జు మహారాజ్ గుండెపోటుతో మృతి చెందారు.ఢిల్లీలోని తన స్వగృహంలో ఆదివారం రాత్రి కన్నుమూశారని కుటుంబ సభ్యులు చెప్పారు.బిర్జు మహారాజ్ వయసు 83సంవత్సరాలు.పండిట్ బిర్జు మృతి పట్ల పలువురు ప్రముఖులు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.ఉత్తరప్రదేశ్‌లోని లక్నోఘరానాలో 1938 ఫిబ్రవరి4నబిర్జూమహారాజ్ జన్మించారు. ఆయన అసలు పేరు పండిట్ బ్రిజ్మోహన్ మిశ్రా.ఆయన ప్రతిభ గుర్తింపుగా చాలా అవార్డులు పొందారు.అతను సంగీత నాటక అకాడమీ అవార్డు, కాళిదాస్ సమ్మాన్ పొందాడు.బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, ఖైరాగఢ్ విశ్వవిద్యాలయాలు కూడా బిర్జు మహారాజ్‌ను డాక్టరేట్‌లతో గౌరవించాయి.భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డు కూడా అందించింది.దేవదాస్,దేద్ ఇష్కియా,ఉమ్రావ్ జాన్, బాజీరావ్ మస్తానీ లాంటి బాలీవుడ్ చిత్రాలకు బిర్జూ మహారాజ్ డాన్స్ మాస్టర్‌గా పనిచేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## తగ్గుముఖం పట్టినట్టేనా?

ఢిల్లీ, తొలివెలుగు: ఇండియాలో గత కొన్నిరోజులుగా రికార్డ్ స్థాయిలో కేసులు నమోదు అవుతున్న సంగతి తెలిసిందే.అయితే తాజాగా ఈ కేసులు కాస్త స్వల్పంగా తగ్గాయి.గడిచిన 24 గంటల్లో 2,58,089 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇదే సమయంలో 385 మంది మృతి చెందారు.అలాగే గడిచిన 24 గంటల్లో 1,51,740 మంది ఈ మహమ్మారి నుంచి పూర్తిగా కోలుకున్నారు. ప్రస్తుతం 16,56,341 యాక్టివ్ కేసులు ఇండియాలో ఉన్నాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఎర్రగడ్డలో.. కరోనా కలకలం!

హైదరాబాద్,తొలివెలుగు: తెలంగాణలో కరోనా కలకలం రేపుతోంది. విద్యాసంస్థలు,ఆస్పత్రుల్లో ఎక్కువగా కరోనా బారిన పడుతున్నారు. తాజాగా ఎర్రగడ్డ మెంటల్ ఆస్పత్రిలో 66 మందికి పాజిటివ్ అని తేలింది.వీరిలో 9వైద్యసిబ్బంది ఉండగా..57 మంది రోగులకు ఈ మహమ్మారి సోకింది.ఎక్కువ మందికి తేలిక పాటి లక్షణాలు మాత్రమే ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెంట్ తెలిపారు.తీవ్ర లక్షణాలు ఉన్న వారిని ఐసోలేషన్‌లోఉంచామని అన్నారు.ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. చికిత్స అందిస్తున్నామని చెప్పారు.పది రోజుల క్రితం గాంధీ, ఉస్మానియా ఆస్పత్రిలో కరోనా కలకలం సృష్టించింది. గాంధీ ఆసుపత్రిలో 44 మందికి, ఉస్మానియా ఆసుపత్రిలో 50కి కరోనాపాజిటివ్‌గా తేలింది.గాంధీలో 20మంది ఎంబీబీఎస్ విద్యార్థులు, 10 మంది పీజీ విద్యార్థులు, నలుగురు బోధన సిబ్బంది, 10 మంది హౌజ్ సర్జన్స్ కోవిడ్ బారిన పడ్డారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కరోనాతో గేయ రచయిత మృతి

ముంబై, తొలివెలుగు: కరోనా మహమ్మారికి సామాన్య ప్రజలతో పాటు రాజకీయ,సినీ ప్రముఖులు కూడా బలైపోతున్నారు. తాజాగా బాలీవుడ్ సినీ గేయ రచయిత ఇబ్రహీం అష్క్ మృతిచెందారు.ఇబ్రహీం అష్క్ వయసు 70 సంవత్సరాలు.ఇటీవల ఆయన కు కరోనా పాజిటివ్ వచ్చింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# థర్డ్ ఫ్రంట్.. ఎవరూ నోరు మెదపరేంటి?





హైదరాబాద్, తొలివెలుగు:
ఊ అంటే..ఆ అంటే కేంద్రంపై యుద్ధమనే కేసీఆర్‌కు టైం కలిసొస్తున్నట్టుగా కనిపించటం లేదు.నేను కాలుపెడితే ఢిల్లీలో భూకంపమే అంటూనే..పదే పదే ఢిల్లీ వెళ్లటం, ప్రధాని నుంచి అన్ని మంత్రిత్వశాఖలతో సుహృద్భావ సమావేశాలు, శాలువాలతో సత్కరించుకోవటాలు..ఓ వారం పాటు హస్తినలో అన్నీ చక్కదిద్దుకుని హైదరాబాద్ తిరిగిరావటాలు వంటి చర్యలను దేశంలోని పార్టీలన్నీఓ కంట కనిపెడుతూనే ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.ఎందుకంటే థర్డ్ ఫ్రంట్ ఏర్పాటుపై కొనసాగుతున్నప్రతిష్టంభన చూస్తుంటే..వివిధ రాష్ట్రాల నేతలు కేసీఆర్ ను అంతగా నమ్ముతున్నట్టు అనిపించటం లేదని విశ్లేషకుల భావన. గత ఏడేళ్ల టీఆర్ఎస్ పార్టీ పోకడలు,పార్లమెంట్‌లో వివిధ సందర్భాల్లో,వివిధ కీలకమైన బిల్లుల సందర్భంగా టీఆర్ఎస్ ఎంపీల తీరు అన్నీ విశ్లేషిస్తున్నారు.సాగు చట్టాలపైనా ఒక్కోసారి ఒక్కోలా ప్రవర్తించటం కూడా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

థర్డ్ వేవ్ వచ్చింది..కానీ థర్డ్ ఫ్రంటేదీ?
కేసీఆర్‌పై జాతీయ నేతలకు నమ్మకం లేదా?
మమత, పట్నాయక్, స్టాలిన్.. నేతలనిశ్శబ్దం
ఇటీవలే లెఫ్ట్ నేతలతోనూ మంతనాలు
తాజాగా కేసీఆర్ కు హ్యాండిచ్చిన లాలూ తనయుడు
బీజేపీతో అంటకాగడం వల్లే నమ్మకం పోయిందా?
కేసీఆర్ గురించి అంతా తెలిసిపోయిందా?

## కొత్తగూడెం..కొత్త కోణం!

కొత్తగూడెం, తొలివెలుగు: తెలంగాణలో ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ పొలిటికల్ హీట్ మాత్రం పెరుగుతూ పోతోంది. ప్రధాన పార్టీలన్నీవిమర్శలు, ప్రతి విమర్శలతో వాతావరణంలో వేడిని పెంచుతున్నాయి. కీలక నేతలంతా విపక్షాలపై ఓవైపు దాడి చేస్తూనే స్వపక్షం లో సీట్లు సర్దుబాటుపై వ్యూహాలు రచిస్తున్నారు.ఈ నేపథ్యంలో టీఆర్ఎస్ లో కొత్తగూడెం అసెంబ్లీ స్థానంపై చర్చ జరుగుతోంది. కొత్త గూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు రాఘవ ఇటీవల వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.ఈ దెబ్బతో వనమా వెంకటేశ్వరరావుకు ఈసారి గులాబీ బాస్‌టికెట్ ఇచ్చే అవకాశం లేదని పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.దీంతో ఆశావహుల కన్ను

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సభ్యత్వం.. “హస్త” వ్యస్తం

నల్గొండ,తొలివెలుగు: నల్లగొండలో కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగంగా సాగుతోంది.అయితే మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు సమావేశంలో కార్యకర్తల మధ్య వివాదం చెలరేగింది.ఫ్లెక్సీపై మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్ ఫోటో లేకపోవడంతో ఆయన వర్గీయులు అభ్యంతరం తెలిపారు. వారిపై వారు విమర్శలు చేసుకున్నారు.ఈ విషయంలో సీనియర్ నేత జానా రెడ్డి జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది. మిర్యాలగూడ ప్రాంత కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్టను కాపాడాలనిఈ సందర్భంగా జానా కోరారు. మిర్యాలగూడలో కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు తన సలహాలు సూచనలు కచ్చితంగా ఇస్తానని అన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రికార్డులు గాయబ్

మంచిర్యాల, తొలివెలుగు: ఎన్ హెచ్-363 విస్తరణలో భాగంగా మంచిర్యాల జిల్లా మందమర్రిలో భూములు కోల్పోయిన ఆదీవాసీలకు న్యాయం చేయాలని సోషలిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎంవీ.గుణ డిమాండ్ చేశారు.రెవెన్యూ సిబ్బందితో కలిసి కొంతమంది అధికార పార్టీ నాయకులు ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.99,130,131,141 సర్వే నంబర్లలో ఉన్న భూమిని..రికార్డుల్లో మార్పులు చేసి అక్రమ సంపాదనకు తెరలేపారని అన్నారు.99 సర్వే నంబర్‌లో భూమిని కోల్పోయిన ఆదివాసీలకు కాకుండా అనర్హులకు అవార్డు ప్రోసీడింగ్ ఇవ్వడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.130, 131 సర్వే నంబర్లలలో అసలైన వారసులు నాలుగు కుటుంబాలు కాగా..ఒక కుటుంబానికి చెందిన వారసులనే అర్హులుగా ప్రకటించారని మండిపడ్డారు.141 సర్వే నంబర్‌లో ముందు ఇద్దరు అన్నదమ్ములకు అవార్డు ప్రోసీడింగ్ ఇచ్చి.. ఇప్పుడు అందులో ఒకరికి భూమి లేదని ఎంక్వైరీలో తేలిందని

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కోహ్లీ..ఇగో వద్దప్పా!

ఢిల్లీ, తొలివెలుగు:



టీమిండియా కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలన్నవిరాట్ కోహ్లీ నిర్ణయాన్నిస్వాగతిస్తున్నామన్నారు మాజీ క్రికెటర్ కపిల్ దేవ్.కానీ కోహ్లీ ఇగో పక్కనపెట్టి తన జూనియర్ కెప్టెన్సీలో ఆడాల్సిన అవసరంఉందన్నారు.ప్రస్తుతం కోహ్లీ గడ్డు కాలాన్ని గడుపు తున్నాడని, తీవ్ర ఒత్తిడిలో కనిపిస్తున్నాడని అభిప్రాయపడ్డారు కపిల్.కోహ్లీ స్వేచ్ఛగా ఆడటానికే కెప్టెన్సీని వదులుకున్నాడని అన్నారు.కోహ్లీ ఎంతో పరిణతి చెందిన ఆటగాడనీ,కెప్టెన్సీ వదులుకునే ముందు బాగా ఆలోచించి ఉంటాడని చెప్పారు.తాను కూడా జూనియర్స్ కెప్టెన్సీలో ఆడానని అన్నారు. క్రిష్ణమాచారి శ్రీకాంత్,మహ్మద్ అజారుద్దీన్ వంటి తన జూనియర్ల కెప్టెన్సీలో తాను ఆడినట్లు తెలిపారు కపిల్. తనకు ఆ సమయంలో ఎటువంటి ఇగో లేదని చెప్పారు.ఇప్పుడు కోహ్లీ కూడా అలానే ఇగో లేకుండా ఆడాలని సూచించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అందుకే.. మీకు ఓటేశాం!



కరీంనగర్, తొలివెలుగు: ప్రత్యర్థుల పై మాటల తూటాలు పేల్చే ఎమ్మెల్యే ఈటల రాజేందర్..నాట్లు వేసే కూలీల వద్దకు వెళ్ళి నవ్వులు పూయించారు.అకాల వర్షాలకు అతలాకుతలం అవుతున్న రైతన్నకు భరోసా ఇస్తూ వారి పొలాల దగ్గరికి వెళ్తున్న ఈటల రాజేందర్ హోసోమవారం బావుపేటలో నాటు వేస్తున్న కూలీలతో మాట్లాడారు. వారి బాగోగులు, మంచి చెడులు అడిగి హోతెలుసుకున్నారు.అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అయితే ఆ సమయంలో నాట్లు వేసే కూలీలు చల్లగా ఉండు అంటూ దీవెనలు ఇచ్చారు.ఏకష్టం వచ్చిన ఆదుకుంటావు అనే నమ్మకంతోనే కెసిఆర్ ఎన్నిడబ్బులు ఇచ్చినా మీకు ఓటు వేశామని మీరు చల్లగా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఏం తండ్రి.. బతికుండగానే?

మహబూబ్‌నగర్,తొలివెలుగు: బతికుండగానే కన్నకూతురికి పిండంపెట్టిన తండ్రి..ఈ ఘటన మహబూబ్ నగర్ జిల్లాలో చోటుచేసుకుంది.తనకు ఇష్టం లేనిపెళ్లిచేసుకుందని ఆ తండ్రి ఇలా చేశాడు.చిన్నచింతకుంట మండలం మద్దూరు గ్రామానికి చెందినభార్గవిఅనేయువతి.. అదే గ్రామానికి చెందిన వెంకటేశ్ అనే యువకుడిని ప్రేమించింది.అయితే ఆమె తండ్రి వారి ప్రేమకు అడ్డు చెప్పాడు. దీంతో..ఈనెల13న వెంకటేశ్,భార్గవిపెద్దలకుచెప్పకుండా ప్రేమ వివాహం చేసుకున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# దారి తప్పింది..దడదడలాడిస్తోంది

ఒమిక్రాన్‌పై వైద్యనిపుణుల మాట
క్రమంగా పెరుగుతున్నకొత్త వేరియంట్ కేసులు
థర్డ్ వేవ్ నగరాల్లో ముందు అంతమవుతుంది
డెల్టా, ఒమిక్రాన్ లక్షణాల్లో స్వల్ప తేడాలే!



ఢిల్లీ, తొలివెలుగు:

ఒమిక్రాన్ మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాతోపాటు ఈ కొత్త వేరియంట్ కేసులు కూడాక్రమంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒమిక్రాన్‌కి, కరోనాకు ఉన్న సంబంధం ఏంటి అనేదానిపై పెద్దఎత్తునచర్చజరుగుతోంది.ఈ రెండు ఒకే జాతికి చెందిన వైరస్‌లా? కాదా? కరోనా ఒమిక్రాన్‌గా రూపాంతరం చెందిందా? అనే అధ్యయనం చేస్తున్నారు శాస్త్రవేత్తలు.ఈ అంశంపై ఉన్న అనుమానాలను తీరుస్తూ ప్రముఖ వైరాలజిస్టు, సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ రిసెర్చ్ ఇన్ వైరాలజీ మాజీ డైరెక్టర్ డాక్టర్ టి.జాకబ్ జాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.కరోనా కొత్త వేరియంట్లు,మ్యుటేషన్లు అభివృద్ధి చెందుతున్న క్రమంలో దారి తప్పి పుట్టుకొచ్చిన వైరస్ ఈ ఒమిక్రాన్ అని అన్నారు.ఒకరకంగా చెప్పాలి అంటే ఈ కొత్త వైరస్ ఒక అక్రమ సంతానం లాంటిది అని చెప్పారు. వుహాన్ లో కరోనా మొదటి వేరియంట్‌కి ఇది మూడో జనరేషన్ గా చెప్పొచ్చు అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రెండు వేరియంట్లు ఒకేసారి ముమ్మడిగాదాడిచేస్తున్నాయని

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

